స్కెచ్ :

# సూర్య శ్రీ

—శ్రీ పిశిపాటి శ్రీరామచంద్రమూర్తి

గంటల గడియారము గంటలు నాల్గు టంగ్ టంగ్ మని మ్రోగింది. కొక్కొ్కరో కో యని కోళ్ళు అరిచినాయి. చకోరపక్షులు చకచక కిచకిచమని కూసినయి, కూనలను గూళ్ళలో విడిలిపోతూ.

ప్రభాత ప్రకాశములు ప్రపంచమున వెలుగందినై. వెలుగు నీడలను వెదజల్లుతు తూర్పున తూర్యస్వరములతో.

అరుణరేఖలు అడుగడుగుకు అంబరవీధిని ఎగబ్రాకుతు పశ్చిమాద్రికి పరిగిడినాయి. పరమాత్ముని ప్రచండ ప్రకాశములై.

తేజోమూర్తి తేజోమయి అయిన సూర్యభగవానుడు నిగనిగలాడే నిప్పులు గ్రక్కుచున్నట్లు ఉదయించాడు ఉత్తమ దిక్కున.

ప్రమత్తులై పవళించిన పురుషులు లేచారు. భార్యలు భారమైన భారత భూమిని చిమ్మి నీళ్లు చల్లి ముగ్గులిడుచుండగా—

కాలము కాళ్ళను కలిగించుకొని పరధ్యాస లేకుండా పరుగెత్తు చున్నది. సైము ట్వల్వు అయింది.

ఆఫీసునుండి ఆఫీసర్లు ఇళ్ళుజేరి భోజనానంతరము పవళించారు. కాని కరుణామయికి కాలయాపన చేయ సైము ఎక్కడిది. అలాగా అంబరవీధిని తన దారిలో తను పోవుచున్నాడు. పవళించిన పరులనుచూచి ప్రమత్తుడుగాక.

మధ్యాహ్నపు మటమటలాడే మండుటెండలో పనిలోకి పరిగెత్తారు పనివారు.

పరమాత్ముడు ప్రపంచ పరిస్థితులను పగలల్లా పరికించి పర్యవసానమును కనులార కనుగొన మన సొప్పక తనువును తన లోకమునకు తీసుకొనిపోవుటకు హస్తాద్రికి హయములను తోలాడు తొందరగా. శరవేగమున హయములు పర్విడినాయి పశ్చిమాద్రికి.

ప్రపంచములోని జీవరాసులన్నియు జీవముల చేతిలో పెట్టుకొని చేరినాయి యిళ్ళను. యెదురు చూచుచు ఎగురలేక తపన పడుతున్న తనయుల వద్దకు.

సూర్య కిరణాలతో తెజరిల్లిన తూర్పుదిక్కు పశ్చిమాద్రికి పోయిన పరమాత్ముని పరికించుచుంట చీకట్లు చిందులాడినాయి.

తూర్పు దిక్కును తొణికిసలాడింది పశ్చిమాద్రి పరమాత్ముని నీడలలో నీటుగా నిల్చుని, తన సంగతి తాను గుర్తించక.

పరమాత్ముడు ప్రేమజీవులకు ప్రసాదుడు గాని గర్వజీవులకు గరుణామయుడుకాడు. విర్రవీగిన పశ్చిమ వీధిని కూడా వదలి వెళ్లిపోయినాడు. ఎక్కడికో ఎందుకో ఏ ప్రేమ జీవులను రక్షించుటకో.

దీవులలో దీపములు దివ్యజ్యోతులలా ఇంటింట వెలుగును వెదజల్లి పరటాపంచలు చేసినై పరమాత్ముని వెనుకాడిన నీలినీడలను.